పాండవేయుల గిడ్పరుచునాడు
కపటంబు జూదంబు కల్పించి
ధర్మజు సిరులెల్ల దోచి వంచించునాడు
పసిబాలు నభిమన్యు పదిమంది రథికులు
మాయ వైఖరి పరిమార్చునాడు
తే॥ గీ॥ కర్ణ ! యీ ధర్మపన్నము లెక్కడికిపోయె
యిన్నిటికి మూలకారణుడ వీవకావె
కట్టి కుడుపదె నీ పాపకర్మఫలము
తనకు యీనాడు వలయునే ధర్మరక్ష.

13. భీష్మ
కృష్ణహరే మాధవ మధుసూదనశౌరీ ॥కృ॥
శరణం తవచరణం - మే పాహి మురారే
ఏహి మురారే - మాం పాహిమురారే ॥కృ॥
త్వమేవ దేవ మే మాతాపితా చ దీనబంధో
ఇతఃపరం - న - జానామి పాహి కృపాసింధో
మాం పాహి కృపాసింధో. ॥కృ॥

14. భీష్మ
తే॥ గీ॥ బలమువీర నాకు, భక్తుండ నీయెడ
ఆలి బిడ్డ లేని యట్టివాడ
కావు నన్ను అధిక కారుణ్యమున
యిమ్మనుజ్ఞ కమలదళ మనోజ్ఞనయన.

—:o:—

వాణీ ప్రెస్, విజయవాడ.

# BHISHMA




## Srinivasa Films, Bezwada Release

Distributors for Andhra. Orissa and
Bengal Provinces
CHAMRIA TALKIE DISTRIBUTORS, BEZWADA.

Price : 0—1—0

# నటీనట బృందము

| | | |
|---|---|---|
| భీష్మ | — | గౌరీనాథశాస్త్రి<br>మాష్టరు కృష్ణారావు |
| కృష్ణ | — | సి. యస్. ఆర్. ఆంజనేయులు |
| వ్యాస | — | పారుపల్లి సత్యనారాయణ |
| పరశురామ | — | బలిజేపల్లి లక్ష్మీకాంత కవి |
| దాశరాజు | — | రామిరెడ్డి |
| సాళ్వ | — | ఎ. వి. సుబ్బారావు |
| అంబ | — | శ్రీమతి కృష్ణవేణి |
| గంగ | — | లక్ష్మీరాజ్యం |
| సత్యవతి | — | మహాలక్ష్మీకుమారి |
| లలిత (బొంబాయి) | — | జూనియర్ శ్రీరంజని |

మాటలు — పాటలు

బలిజేపల్లి లక్ష్మీకాంత కవి, బి. టి. నరసింహాచారి (ఢంకా)

ఛాయాగ్రహణము :

డి. యస్. కోట్నీస్

ఆర్టు డైరెక్టరు :

టి. వి. యస్. శర్మ

సంగీతం :

మోతీబాబు, గౌరిపెంచల నరసింహారావు

శబ్దగ్రహణం :

యం. బి. వాల్కే

ఎడిటింగ్ & కథ సినేరియా డైరెక్షన్ :

చిత్రపు నారాయణమూర్తి.

# BHEESHMA

## SYNOPSIS

Santhanu was the monarch of Hastinapura. He married Ganga who threw away one after another seven of the chidren as soon as they were born. The eighth was Bheeshma. Aa Ganga was about to throw away this child also into Ganges Santanu intervened. Ganga left the monarch. As the boy grew up she put him in the care of Vasista who gave sound education in all arts and sciences. Later he was given special lessons in archery by Parasurama.

One day when he was hunting in the nearby forests Hastinapura Santanu saw a boy practising archery. Not knowing that the monarch was his father, the boy was about to fight with him when Parasurama appeared on the scene and told Santhanu that the boy was his son. The monarch rejoiced and took him to his capital, He was made the Crown Prince of Hastinapura.

On a pleasant evening when Santhanu was on the banks of the sacred Ganges he happened to see a beautiful maiden, Matsyagandhi, the daughter of Dasaraja, a boatswain. He fell in love with her, but could not marry as he was told by Dasaraja that he would not agree to the proposal unless the monarch promised to crown the boy born to Matsyagandhi as the ruler of Hastinapura after Santanu. Bheeshma, who was till then known as Devavrata, came to know of this and to satisfy the desire of his father he sacrificed his own mundane pleasure, went directly to Dasaraja and told him that he would gladly cede the throne to Matsyagandhi's son and that he would be bachelor till his death. Santanu then married Matsyagandhi and for the sacrifice his son had made he gave him the boon of 'Swatchanda Maranam'.

By Matsyagandhi Santanu had two sons, Chitrangada and Vichitraveerya. As had been promised Bheeshma

proclaimed Chitrangada as the rightful heir after the death of Santanu.

King of Kasi did not invite Chitrangada for the Swayamvara of his daughters. Bheeshma felt that this was an insult. He at once marched to Kasi and brought the three daughters of the King of Kasi to Hastinapura. Ambika and Ambalika were married to Chitrangada. As Amba said that she loved Salwa, she was sent away. But the debauchee Salwa refused to accept her as his wife. The disappointed Amba prayed Bheeshma to allow her to be his wife. He refused in obedience to the promise already made to Dasaraja. Amba then sought the help of Parasurama who advised Bheeshma to accept her hand but Bheeshma was adamant. Then a fight ensued between the Guru and his disciple. They fought for 22 days. Vyasa then compromised them both. Amba left broken hearted and made penance. Lord Siva appeared and told that she would be born in her next birth as Sikhandi and would be the cause of Bheeshma's death. Chitrangada and Vichitraveerya died issueless. The very Matsyagandhi for whom Bheeshma had to live the life of celibacy then wished that he should marry to beget childern and keep the line of Kuru dynasty. But he kept his orginal promise.

Later when the great war of the Mahabharata broke he had to take the side of the Kurus though he knew full well that the justice was on the side of the Pandavas. He fought so bravely that none could stand before him and even Lord Krishna had to appear with his Chakram. Yet he was indefatighble. At last Arjuna had to play a foul game. He placed between him and Bheeshma Sikhandi. Bheeshma at once ceased fighting. Though wounded he lay on a bed prepared of arrows till Uttarayana arrived and cheerfully gave up his soul amidst the lamentations of both Kurus and Pandavas.

—□—

# ★ భీష్మ ★

## కథాసంగ్రహము

శంతను మహారాజు గంగను పరిణయమాడినాడు. ఆమె మాటకు అడ్డుచెప్పనని బాసచేసి కన్నబిడ్డల నేడుగురిని గంగపాలుచేసినా మాట్లాడలేక పోయినాడు. తేజోమూర్తియయిన యెనిమిదవ శిశువుగూడ గంగపాలు కాబోవుట తెలుసుకుని శంతనుడు గంగను నిరోధించినాడు. బాసప్రకారము కుమారునితో గూడ అంతర్ధానమైంది.

గంగాపుత్రుడు క్రమక్రమముగా వసిష్ఠ పరశురామాదులవలన సకలవిద్యలు నేర్చి ఒకనాడు ప్రమాదమున తండ్రితో యుద్ధమునకు దలపడి, పరశురామునివలన నిజము గుర్తెరిగి హస్తినాపురమునకు యువరాజుపదవి నలంకరించినాడు.

శంతనుడు దాశరాజు పుత్రికయగు మత్స్యగంధిని మోహించి ఆమె తండ్రిని అడుగుతాడు. మత్స్యగంధి సంతానమునకు రాజ్యము సంక్రమించిన వొప్పుకుంటానంటాడు. శంతనుడు సందిగ్ధంలో పడ్డాడు. భీష్ముడు తనవల ననేగాక తన సంతానమువలనగూడ రాజ్యాధికారము కోరబడకుండ ఆజన్మ బ్రహ్మచారిగా వుండిపోవటానికి ప్రతిజ్ఞచేసాడు.

సత్యవతియందు చిత్రాంగదవిచిత్రవీర్యులనే యిద్దరు కుమారులను గని వారిని భీష్మునికి వొప్పజెప్పి శంతనుడు మరణించెను.

భీష్ముడు చిత్రాంగదుని రాజుగచేసి తాను వ్యాసాశ్రమంలో అధ్యాత్మిక చింతలో మగ్నుడైనాడు. కాని చిత్రాంగదునిమరణవార్త భీష్ముని హస్తినాపురానికి తీసుకువచ్చింది. తిరిగి విచిత్రవీర్యునకు రాజ్యాభిషేకం చేశాడు.

కాశీరాజు తన కుమార్తె స్వయంవరానికి అందరిని ఆహ్వానించాడు విచిత్రవీర్యునిదప్ప. ఈ అవమానానికి పరిహారంగా భీష్ముడు స్వయంవరానికి పోయి అచ్చటు రాజులనందరిని ఓడించి కాశీరాజు పుత్రులైన అంబ, అంబిక, అంబాలికలను హస్తినాపురం తీసుకువస్తాడు. కాని అంబ తా నిదివరకే సాళ్వుని వరించానని చెప్పి వెడలిపోయింది. సాల్వుడామెను నిరాకరిస్తాడు. తిరిగివచ్చి ఆమె భీష్ముని కోరుతుంది. కాని ఆజన్మ బ్రహ్మచారి అందులకు ఒప్పుకోడు. అంబకు కోపంవచ్చి పరశురాముని భీష్మునిపైకి రెచ్చగొడుతుంది. భీష్మును గురువుని చకితుడ్ని చేస్తాడు. అంబ శివుని గురించి తపస్సు చేసి శిఖండిగా జన్మించుతుంది.

కురుక్షేత్ర సంగ్రామంలో కౌరవపక్ష నాయకుడగు భీష్మునివలన పాండవపక్షము భయభ్రాంతమైపోయింది. ధర్మరాజు భీష్ముని ఆయన గెలుచుమార్గము చెప్పుమన భీష్ముడు చెప్తాడు.

వెంటనే శిఖండిని ముందుంచుకుని అర్జునుడు భీష్మునితో తలపడ్డాడు. భీష్ముని పరాక్రమానికి కృష్ణభగవానుడు సైతము చక్రముపట్టి దూకుతాడు. తుదకు యుద్ధవిముఖుడైన భీష్ముడు అర్జునుడు తనపైన వదలిన శరములనే సెజ్జగాగొని స్వచ్ఛందమరణుడుగావున ఉత్తరాయణపుణ్యకాలమువరకు నిలచెను. ఈలోగా ద్రోణుని సైన్యాధిపత్యము, మహారథుడగు కర్ణుని భీషణసంగ్రామము, దుర్యోధనుని భీభత్సము, మాఘశుక్ల ఏకాదశినాడు భీష్మనిర్యాణము, పాండవవిజయము.

—o—

## * పాటలు *

1. భీష్మ

ఇదేశాస్త్రమని - యిదేశస్త్రమని
దేశరక్షణకై పోవుదము ధీరులమగు యుద్ధవీరుల మగుచు ॥ఇ॥
దేశ సేవయే - దేవసేవయా
దేశమాత సేవసేయ తరలుద మిపుడే - యుద్ధవీరులమగుచు ॥ఇ॥
దుష్టుల శిక్షించుటయె వీరధర్మమా శిష్టుల
రక్షించుటయే క్షాత్రధర్మమా
వీరగీతమె అలకింపుడీ
ఖండనమున శత్రుకోటి గుండెలవియగా
భారత విఖ్యాతి జగతి తేజరిల్లగా
మనము తరలుద మిపుడే

2. చిన్న సత్యవతి

యాలో గంగమ్మ - ఉయ్యాలో గంగమ్మ !
గంగానది అలలే మన తూగుటుయ్యాలా
గంగానది అలలే మన పూలటుయ్యాలా
సుమయానసలీలా - మృదుమోహనశీల
సుఖజీవన హేలా - నౌకాజీవనము పావన జీవనమా
కలమధురిత - యులప్రాయపుగీతి
యాలో ! యాలో వడిగాలిశ్రుతి తాళగతి
పాడరె సంప్రీతి - నౌకా !



సారసుధా నౌక - సంసారసుధా నౌక
వరతారక నౌకా - సుఖసాధనమీ నౌకా
గృహజీవన నౌకా - ఉయ్యాలో జంపాలో
దరిజేర్చెడు నౌకా—
వరతారక నౌకా - ఆనందపునౌకా ॥నౌకా॥

3. పాట

మంగళగౌరి పాడంగరాదె - వేడంగరాదె
సకలశుభకరి గౌరీమతల్లి - ప్రభు
దంపతులను బ్రోవరావె
వరము లొసగి యెపుడున్ - శుభము లలరన్
కరుణ గని పాలింపరావె ॥మం॥

సత్యవతి

నిదురపోరా నాయనా - జోలపాడెదరా
లాలి మోహన - ప్రేమరూప ॥లాలీ॥
జగదంబ కలుషహారీ - జయసర్వమంగళాహారీ
గౌరీమాత నీ నామస్మరణయే
భవతారకమా గాదా
సంకటహారీ త్రిభువనేశ్వరీ -
త్రిపురసుందరీ దేవీ !
మంగళహారతి గొనుమా - జయమంగళహారతి గొనుమా
జై గౌరిమాతా

4. వ్యాస

అరిషడ్వర్గయుతంబు యీ జగము మాయామోహబంధంబు రూ
గరతిన్ మానవుడెప్డు కర్మలను నిష్కామంబుతో జేయుచున్
స్థిర చిత్తుండయి కష్ట సౌఖ్య సమదృష్టిన్ గల్గి వర్తింపనా
పరమార్థంబును పూరుషార్థ మిదియే భావింపు దేవవ్రతా !

5. అంబ, అంబిక, అంబాలిక

అంబ—ఆశలే తీరెగా నా కోర్కెలే పండెగా
అంబిక—మన కన్నె చెరయే తీరునుగా
అంబాలిక—మన కన్న కలయే నిజమాగా
అంబ—నా మనోధవుడె నాధవు డౌగా

నామది తెమ్మది పొందునుగా
అంబిక — నీపతి నాపతి యొకడే యౌగా
అంబాలిక — మన సౌఖ్యములే ఒకే తీరాగా
అంబ — సుధలజిల్కు నా ప్రణయజీవనమె
మధుర మధుర మౌగా
ఒక మధురగీత మౌగా

6. అంబ

కన్నెచెరన్ దరింప కోరగాని ఆరాధనుచేసి నన్నుజీ
వన్నరకంబె నాకనుభవంబుగ జేసితివా దురాత్మ నా
జన్మము తీరునంతకు తపంబొనరింతు మరొక్క జన్మకై
నన్నిను సంహరింతు ప్రధమంబున మృత్యుకరాళమూర్తినై.

7. అంబ

పాపినా కులటనా
పలుకవేలా నా స్వామీ
భారమౌ యీ బ్రతుకు భరియింపలే నింక
ప్రాణమే గొనిపోవవా - ఓ దేవా
మానంబె - కాపాడ
అనురాలినప్రేమోడు - ఆశవీడిన బ్రతుకు
అడవిమయూరీతి అడగెనా సౌరభము
ప్రాణమే గొనిపోవవా ఓ దేవా
మానంబె కాపాడవా.

8. సత్యవతి

యీలోకమే కనుమూసె
చీకటి తెరవే మూసె
గ్రహణము కానిదే రవిబింబమును ||యీ||
రాహువు మ్రింగెడి రహి దోచె
పగటి చందురుని చందముగా
గోదలిమోమున కళవాసె
కాళరాత్రి పెన్నాడిన జాడ కాలసర్పమే కారదే



గాలిదీపములు రెపరెపలాడె
ఆశాజ్యోతి నే డేమో - నే డేమో ఏమౌనో............

9. వ్యాస - పాట

గంగే కలుషవిభంగే - కరుణాసాగర తరంగే ||గం||
పాహిపాహి గంగే పాపశాంతరంగే
హరిచరణాంబుజ మోరిమరందే
హరజటాజూట - మందిరే వందే -
త్రిభువన పావన జీవనే
ఏహి లోకజననీ భవానీ.

10. అంబ

అథవా - రావా - ననుపాలింపగ రావ
శంకర శివశంకర
పగతుడైన ఆ బ్రహ్మచారినే
దునుమన్ వరమీవా ||అ||
పరిభవాగ్ని నను దహించెనుగ
ప్రతిహింసయె నా జీవనమౌగా
భద్రకాళి నే నౌదునుగ
ప్రతిని బట్టితిని భీష్ముని జంపగ
పాలింపగ రావా.............

11. భీష్మ

శా॥ నే శాశించినదీ యనుగ్రహమె తండ్రీ రమ్ము! రారమ్ము కృష్ణా
నీ చక్రహతిన్ మృతిన్ గనుట కన్నన్ నాకు సాయుజ్య సం
ధానంబేది మదీయ దివ్యశరవిద్యాలబ్ధికిన్ సిద్ధి నే
డే సిద్ధింపుము ధర్మమున్ కలిసికొమ్మీ నన్ను నీ యాత్మలో॥

12. కృష్ణ

సీ॥ లేం నిదిరించు కుంతినందనుల లక్క
యింటు వంచించి దహించునాడు
ద్వేషించి యడవిలో ఘోరయాత్రామిష